



# కరపత్రం

SINCE 2014

ఆదివారం మే 10, 2026 | సంపుటి : 2 | సంచిక : 209 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4




## పట్టణ జనాభాకు అనుగుణంగా వసతులు

# సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ అభివృద్ధి

» రోడ్ల విస్తరణతో పాటు మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్

» పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సిఎం రేవంత్



**హైదరాబాద్,మే9 :**

ఆధునీకరణ, పట్టణీకరణతో భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామన్నారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. అండర్ పాస్, సర్ఫేస్, ఎలివేటెడ్ అనే త్రీ లెవెల్ విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించు కున్నామని చెప్పారు.ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే సరిపోదని.. మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని సీఎం వెల్లడించారు. పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని మూడు భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ప్యూర్,క్యూర్, రేర్ అభివృద్ధిని మూడు భాగాలుగా విభజించుకున్నామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు ఏరియాను సర్వీస్ సెక్టార్‌గా గుర్తించా మన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు బయట, రీజనల్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ఏరియాను మాన్యుఫ్యాక్చర్ సెక్టార్‌గా గుర్తించామని తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు బయట ఉన్న ఏరియాను అగ్రికల్చర్ సెక్టార్‌గా గుర్తించామని అన్నారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి సంబంధించి తెలంగాణ రైజింగ్-2047 మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేయడంతో పాటు మన సంస్కృతికి అనుసంధానం చేయబోతున్నట్లు తెలిపారు. నగరంలో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో ఆర్టీసీలో ఈవీ బస్సులను తీసుకొస్తున్నామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేయించి ఈవీ వాహనాలుగా మార్చబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఆధునికీకరణ, పట్టణీకరణతో భవిష్యత్‌లో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సచివాలయంలో నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కమిటీ ఛైర్మన్ మాగుంట శ్రీనివాసులురెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు. గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాలపై సమావేశంలో చర్చించారు.

మిగతాద్ది 2 లో

# నేడు ప్రధాని మోడీ రాక

## నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధింపు



**హైదరాబాద్,మే9**

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదివారం భాగ్యనగర పర్యటనకు రానున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభలో మోదీ పాల్గొని ప్రసంగించ నున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో అటు పోలీసులు, ఇటు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశాయి. ప్రధాని మోదీ ఆదివారం మధ్యాహ్నం 2:50 నిమిషాలకు ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా సభ జరిగే పరేడ్ గ్రౌండ్స్‌కు బయలుదేరుతారు.ప్రధాని పర్యటనను దృష్టిలో ఉంచుకుని పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో మూడంచెల భద్రతా వలయాన్ని నిర్మించారు. సుమారు 2,000 మందికి పైగా పోలీసులతో పాటు, ప్రత్యేక రక్షణ బృందాలు, స్నైపర్లు, ముఫ్తీ పోలీసులు, క్విక్ రెస్పాన్స్ టీమ్స్ రంగంలోకి దిగాయి. ప్రధాని పర్యటన, బహిరంగ సభ కారణంగా సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. ముఖ్యంగా బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి పరేడ్ గ్రౌండ్స్ వరకు వెళ్లే ప్రధాన రహదారులతో పాటూ సికింద్రాబాద్ పరిసరాల్లో వాహనాల రాకపోకలను నియంత్రించనున్నారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు



2లో..

# దుర్గమ్మను దర్శించుకున్న లోకేశ్

▪ పూర్ణకుంభ స్వాగతం పలికిన అధికారులు

**విజయవాడ,మే9 :**

ప్రముఖ పుణ్యక్షేత్రం విజయవాడ ఇంద్రకిలాద్రిపై కనకదుర్గమ్మను ఐటీ శాఖ మంత్రి, టీడీపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ దర్శించుకున్నారు. శనివారం ఉదయం ఆలయానికి వచ్చిన మంత్రికి దేవాదాయ కమిషనర్ రాంచంద్ర మోహన్, ఆలయ ఈవో శీనా నాయక్, పాలక మండలి ఛైర్మన్ బొర్ర రాధా కృష్ణ.. పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.

## ఎట్టకేలకు తమిళనాడు

# ఉత్కంఠకు తెర

- తమిళనాడు కొత్త సిఎంగా విజయ్
- విజయ్‌ను నియమిస్తూ గవర్నర్ ఉత్తర్వులు
- నేడు పది గంటలకు సిఎంగా విజయ్ ప్రమాణం
- మద్దతు లేఖలు సమర్పణ..గంటన్నరకు పైగా చర్చలు
- గవరనర్ లేఖతో బయటకు వచ్చిన టివికె అధినేత
- 13లోగా మెజార్టీ నిరూపించుకోవాలని గవర్నర్ సూచన
- ప్రభుత్వానికి బయటనుంచి మద్దతుకు చిన్న పార్టీల నిర్ణయం




**చెన్నై,మే9**

తమిళనాడు రాజకీయాల్లో అనిశ్చితి వీడింది. సిఎంగా జోసెఫ్ విజయ్ నియమితులయ్యారు. దీంతో ఆయన నేడు ఉదయం పదిగంటలకు తమిళనాడు సిఎంగా ప్రమాణం చేయనున్నారు. నెహ్రూ స్టేడియంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి.

2లో..




## 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా విశాఖ అభివృద్ధి

» రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర రింగు రోడ్డు

» వీఎంఆర్డీఏ మాస్టర్‌ప్లాన్‌పై మంత్రి నారాయణ సమీక్ష

**విశాఖపట్నం,మే9 :**

రానున్న 50 ఏళ్లలో విశాఖ నగర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని సెమీ రింగురోడ్డు నిర్మిస్తున్నామని ఏపీ మంత్రి నారాయణ అన్నారు. రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర రింగు రోడ్డు నిర్మాణం చేపడతామని చెప్పారు.

2 లో

## రాష్ట్రంలో శాంతిభద్రతలు

# క్షీణించాయి

» సిఎం చేతిలో హోం ఉన్నా సమీక్షలు లేవు

» చట్టం ఎవరికైనా ఒక్కటిగానే ఉండాలి

» బండి భగీరథ్ కేసు నేపథ్యంలో సబిత వ్యాఖ్యలు



**హైదరాబాద్,మే9 :**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు నమోదైనట్లు వార్తలు వచ్చిన విషయంపై మాజీహోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పందించారు. 17 సంవత్సరాల బాలికకు బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ ఆల్కహాల్ తాగించి అత్యాచారం చేయించడంతో పేట్‌బషీరాబాద్‌లో కేసు నమోదైనట్లు సమాచారం.

# కాళేశ్వరంను తక్కువ చేసే యత్నం

» అధికారంలో ఉండగా ప్రాణహిత కోసం చేసిందేమీ లేదు

» కెసిఆర్ ముందుచూపుతోనే కాళేశ్వరం నిర్మాణం

» బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు



**సిద్దిపేట,మే9 :**

కటిక చీకట్లోనూ కారుదీపం లాంటిది కాళేశ్వరం అని హరీశ్‌రావు తెలిపారు. ఎంత కరవు వచ్చినా నదిలో నీళ్లు ప్రవహించే సత్తా మేడిగడ్డకు ఉందని పేర్కొన్నారు. కేసీఆర్ ముందుచూపుతో ఆలోచించి కాళేశ్వరం నిర్మాణం చేపట్టారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును తక్కువ చేసి మాట్లాడితే తెలంగాణకు ద్రోహం చేసినట్లే అవుతుందని అన్నారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ నీటి సౌలభ్యతను తక్కువ చేసి మాట్లాడకండి అని హితవు పలికారు. జలహారతి అంటూ డ్రామాలు తప్ప కాంగ్రెస్‌లో నిజాయితీ లేదని విమర్శించారు. ఆనాడు ఏడున్నరేళ్లు.. ఈనాడు రెండున్నరేళ్లు కాంగ్రెస్ డ్రామాలు చేసిందని మండిపడ్డారు.

మిగతాది 2లో



# బెంగాల్ సిఎంగా సువేందు అధికారి

- ఆయనతోపాటు ఐదుగురు మంత్రుల ప్రమాణం
- ప్రమాణం చేయించి గవర్నర్ఆర్ఎన్ రవి
- హాజరైన ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు
- చంద్రబాబు సహా పలు రాష్ట్రాల సిఎంలు హాజరు



**కోల్‌కతా,మే9 :**

పశ్చిమ బెంగాల్‌లో మొట్టమొదటిసారి కమలదళ సర్కారు కొలువుదీరింది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా భాజపా నేత సువేందు అధికారి శనివారం ప్రమాణస్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో సువేందు చేత బెంగాల్ గవర్నర్ ఆర్.ఎన్.రవి ప్రమాణం చేయించారు.

2 లో

## తుమ్మడిహట్టిపై ప్రధానిని ఒప్పించండి

### కాంగ్రెస్ ప్రభుత్వానికెఇ జీవన్ రెడ్డి సవాల్



**జగిత్యాల,మే9**

తుమ్మడిహట్టి బ్యారేజీ పూర్తి చేసి ప్రాణహిత జలాలను ఎల్లంపల్లికి మళ్లించాకే.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఓట్లు అడగాలని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి పేర్కొన్నారు.తుమ్మడిహట్ట ఇపేరుతో కాంగ్రెస్ రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. రెండున్నరేళ్లయినా తట్టెడు మట్టి కూడా ఎత్తకేండా ఇప్పుడు హడావిడి చేస్తున్నారని ఆరోపించారు. మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డును ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావుతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వరి, మక్కల కొనుగోళ్లు, తరలింపులో జాప్యంపై మండిపడ్డారు. ప్రధాన మంత్రి మోదీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది 'బడే బాయ్ చోటే బాయ్' బంధమని, హైదరాబాద్‌కు రానున్న ప్రధానికి తుమ్మిడిహట్టిపై విన్నవించి అంగీకారం తీసుకు వస్తే పాలాభిషేకం చేస్తామన్నారు. పగుళ్లు వచ్చిన మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లకు కాంట్రాక్టర్ మరమ్మతులు చేస్తానన్నా ప్రభుత్వం ఎందుకు అంగీకరించడం లేదని ప్రశ్నించారు.

## బండి తనయుడు భగీరథ్‌పై ఫోక్సో కేసు

### - మైనార్ బాలికపై అత్యాచరం జరిపినట్లు ఫిర్యాదు



**హైదరాబాద్,మే9 :**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, తెలంగాణ భారతీయ జనతా పార్టీ కీలక నేత బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయినట్లు సమాచారం. ఒక 17 ఏళ్ల బాలికకు బలవంతంగా మద్యం తాగించి, హైదరాబాద్‌లోని మొయినాబాద్ ఫామ్‌హౌస్‌తో పాటు మరికొన్ని ప్రాంతాల్లో ఆమెపై అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయి.

# బెంగాల్ సీఎంగా సువేందు అధికారి

మొదటి పేజీ తరువాయి
శ్చిమ బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర 9వ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. అగ్నిమిత్ర పాల్, దిలీప్ ఘోష్, అశోక్ కిర్తానియా, నిశిత్ ప్రామాణిక్, క్షుదిరామ్ టుడు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రులు జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, యోగి ఆదిత్యనాథ్, రేఖా గుప్తా, భాజపా జాతీయాధ్యక్షుడు నితిన్ నబిన్ తదితరులు హాజరయ్యారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం సృష్టించిన సంగతి తెలిసిందే. బీజేపీ 207 స్థానాల్లో ఘన విజయం సాధించింది. అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ 80 సీట్లకే పరిమితం అయింది. సువేందు అధికారి రెండు చోట్ల పోటీ చేశారు. నందిగ్రామ్, భవానీపూర్ నుంచి ఆయన బరిలో నిలిచారు. భవానీపూర్ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం కావటం విశేషం. సువేందు భవానీపూర్‌లో మమతాపై 15 వేల ఓట్ల మెజార్టీతో గెలుపు సాధించారు. అవివాహుతుడైన 55 ఏళ్ల సువేందు.. బెంగాల్ కు 9వ సీఎంగా ప్రమాణం చేశారు. ఈ పదవి చేపట్టిన తొలి భాజపా నేతగా అరుదైన చరిత్ర సృష్టించారు. 1970 డిసెంబరు 15న బెంగాల్ తూర్పు మేదినీపూర్ జిల్లాలో సువేందు జన్మించారు. 1998లో మమతా బెనర్జీ స్థాపించిన తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు. అప్పటినుంచి దీదీకి నమ్మినబంటులా మారారు. 2004లో తమలుక్ నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2006లో తొలిసారి కాంథీ దక్షిణ్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత రెండుసార్లు ఎంపీగా గెలిచి లోక్‌సభకు వెళ్లారు.గతంలో మమతా బెనర్జీ క్యాబినెట్‌లో మంత్రిగా పని చేశారు. మమత మేనల్లుడి కారణంగా ఆమెతో విభేదించి.. 2020లో టీఎంసీని వీడి కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. అప్పటినుంచి రాష్ట్రంలో భాజపాను ముందుండి నడిపించారు. ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పార్టీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్‌లో, తాజా ఎన్నికల్లో భవానీపూర్‌లో మమతా బెనర్జీని రెండుసార్లు ఓడించి సంచలనం సృష్టించారు.

# కాళేశ్వరంను తక్కువ చేసే యత్నం

మొదటి పేజీ తరువాయి
మేడిగడ్డ మరమ్మతు చేసి సాగు, తాగు నీళ్లు ఇచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. నాలుగేళ్లలో ప్రాణహితను పూర్తి చేస్తామని చెప్పి.. ఇప్పటివరకు తట్టెడు మట్టి తీయలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. 2024–25 బ్జడెట్‌లో ప్రాణహితకు రూ.2కోట్లు కేటాయించారని హరీశ్‌రావు తెలిపారు. 2025–26 బడ్జెట్‌లో ప్రాణహితకు రూ.30కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రాణహిత చేవెళ్లకు పెట్టింది రూ.50కోట్లు అని అన్నారు. తిప్పి తిప్పి రూ.84 కోట్లే కేటాయించారని.. వీటితో ప్రాణహిత పూర్తవుతందా అని ప్రశ్నించారు.
నిజంగానే కట్టే ఆలోచన ఉంటే బ్జడెట్‌లో నిధులు పెంచాలి కదా అని నిలదీశారు. ప్రాణహితకు సంబంధించి రూ.11వేల కోట్ల పనులు పూర్తయ్యాయని నిన్న రేవంత్ రెడ్డి అబద్దాలు చెప్పాడని మండిపడ్డారు. అసలు కాంగ్రెస్ హయాంలో భూసేకరణ, పనునలకు అయిన ఖర్చు రూ.3708 కోట్లు అని తెలిపారు. రేవంత్ రెడ్డి చెబుతున్న అబద్దాలకూ హద్దూ పద్దూ ఉండాలని అన్నారు. ఆనాడు జలయజ్ఞం కాదు.. ధన యజ్ఞం అన్న రేవంత్ ఇవాళ గొప్పలు మాట్లాడుతున్నాడని విమర్శించారు. ఊసరవెల్లిలా రేవంత్ రెడ్డి రంగులు మారుస్తున్నాడని మండిపడ్డారు. 30 నెలలుగా కుంగిన మేడిగడ్డ పిల్లర్లను మరమ్మతు చేయలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండుటెండల్లోనూ 6400 క్యూసెక్కుల నీరు పోతుందని అన్నారు. మేడిగడ్డ మరమ్మతు చేస్తే కేసీఆర్‌కు పేరొస్తదని తమ్మడిహట్టి అంశం తీసుకొస్తున్నారని తెలిపారు. రాష్ట్రం గురించి రేవంత్ రెడ్డి ఏ మాత్రం ఆలోచించడం లేదని విమర్శించారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి

మొదటి పేజీ తరువాయి
ఈ నేపథ్యంలో మాజీ మంత్రి సబితారెడ్డి మాట్లాడుతూ.. ఒకప్పుడు తెలంగాణ పోలీస్ అంటే దేశంలో మొదటి స్థానంలో దక్షిణాది రాష్ట్రాల్లో కూడా మొదటి స్థానంలో నిలిచిందన్నారు. అలాంటి పోలీసులు ఈ రోజు దేశంలోనే వెనకడుగు వేస్తున్న రాష్ట్రంలో తెలంగాన ఉందంటే బాధ అనిపిస్తుంది. ఆందోళన కూడా కనిపిస్తుంది.. ప్రభుత్వాలు మారుతుంటాయి. దాంతోపాటు ప్రాధాన్యాతలు కూడా మారుతాయి. కానీ ప్రాథమిక బాధ్యత అయిన శాంతిభద్రతలు విస్మరిస్తే రాష్ట్రమే అధోగతి పాలవుతుందని అనడానికి ఈ రెండున్నర సంవత్సరాలు ఉదాహరణన్నారు.. మన రాష్ట్రంలో శాంతి భద్రతలు అనగానే రాజకీయ వేధింపులు, ప్రతిపక్షంలో ఉన్నవారిని ట్రాప్ చేయడం తప్పితే ఏం జరగుతుంది రాష్ట్రంలో అనేదానిపై రివ్యూ చేసుకునే పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. తెలంగాణ సాధించుకున్నమంటే ఏదో భౌగోళికంగా సాధించుకున్నది కాదు. ప్రశాంతమైన వాతావరణం ఉండాలి.. పెట్టుబడులు వెల్లువలా రావాలి. ఈ రాష్ట్రంలో ఉన్న యువత అందరికీ ఉపాధి దొరకాలినే ఆలోచనతో ఈ రాష్ట్రాన్ని సాధించుకున్నం అని అన్నారు. ఞష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడాల్సిన ప్రభుత్వానికి ఉందని విజ్ఞప్తి చేస్తున్నా. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా హోంమంత్రి దగ్గరకు పరెగెత్తేవాళ్లు. రాష్ట్రంలో హోంమంత్రి లేరు. ఎందుకంటే ముఖ్యమంత్రే హోం మంత్రి. కానీ ఒక్కోసారి ఆ బాధ్యతను విస్మరించాలరేమో అనిపిస్తుంటుంది. ఎప్పుడు వెళ్లినా ముఖ్యమంత్రి కమాండ్ కంట్రోల్ సెంట్రల్‌లో సమీక్ష చేస్తున్నారని ఎప్పుడూ వింటుంటాం. ఏం సమీక్ష చేస్తున్నారని.. అనుకుంటే ఒక హోంశాఖ తప్ప మిగితా అన్ని సమీక్షలు జరుగుతంటాయి. కానీ కమాండ్ కంట్రోల్‌లో కూర్చొని హోంశాఖను సమీక్షించాలన్న ఆలోచన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి లేదని చెప్పుకోవాల్సి రావడం బాధాకరమైన విషయమన్నారు. కేంద్రమంత్రి కొడుకా.. వేరే వ్యక్తి కొడుకా అని కాదు.. తప్పు చేసినప్పుడు సామాన్యుడికి ఏ చట్టం ఉంటుందో ఆయనకు కూడా అదేచట్టం ఉండాలే. ఎవరైతే కంప్లెయింట్ ఇచ్చారో దాన్ని రిసీవ్ చేసుకోవాలె. కచ్చితంగా పోక్సో కేసు పెట్టాల్సిందే. ఎందుకంటే రిపోర్ట్ తీసుకుంటే ఆ అమ్మాయి 17 ఏండ్లు అని విన్నా. కాబట్టి పెట్టాల్సిందే. కేసు రిజిస్టర్ చేయాల్సిందే. చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిందని సబిత అన్నారు.

# బండి తనయుడు భగీరథ్‌పై పోక్సో కేసు

మొదటి పేజీ తరువాయి
ఈ వేధింపుల కారణంగా బాధితురాలు రెండుసార్లు ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు సమాచారం. చివరికి గత అర్ధరాత్రి ఆమె పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అయితే, మొదట్లో బండి భగీరథ్‌పై కేసు నమోదు చేసేందుకు పోలీసులు వెనుకాడటంతో పోలీస్ స్టేషన్ వద్ద సుమారు ఆరు గంటల పాటు హైడ్రామా చోటుచేసుకుంది. ఆ తర్వాత బాధితురాలి నుంచి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసు అనంతరం బండి సంజయ్ కొడుకు భగీరాథ్ మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాడు. ఇంతకుముందు కూడా కాలేజీలో ఒక విద్యార్థిపై దాడి చేసి భగీరథ్ వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. అయితే భగీరథ్‌పై పాత వివాదాల నేపథ్యంలో దర్శకుడు రామ్ గోపాల్ వర్మ గతంలో చేసిన ట్వీట్ ఇప్పుడు మళ్ళీ వైరల్‌గా మారింది. భగీరథ్‌ను ఇరాక్ మాజీ నియంత సద్దాం హుస్సేన్ కుమారుడు ఉదయ్ హుస్సేన్‌తో పోలుస్తూ ఆర్జీవీ అప్పట్లో చేసిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా నిలిచింది.

# దుర్గమ్మను దర్శించుకున్న లోకేశ్

మొదటి పేజీ తరువాయి
అమ్మవారి ఆలయంలో లోకేశ్ ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి దర్శనం అనంతరం లోకేశ్‌కు వేద పండితులు ఆశీర్వాదం అందించగా... అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని ఆలయ అధికారులు అందజేశారు. లోకేశ్ రాకతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా దుర్గమ్మ ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆలయ అభివృద్ధి గురించి అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అమ్మవారి దర్శనం కల్పించాలని అధికారులకు తెలిపారు. అనంతరం ఏపీ ప్రభుత్వ సలహాదారులు వేమూరి రవి కుమారు కుమారుడు కిరణ్ వివాహ వేడుకల్లో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు.

# 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా విశాఖ అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి
వీఎంఆర్డీఏ మాస్టర్‌ప్లాన్‌పై మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో కలిసి అధికారులతో నారాయణ సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. నగరం అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ అవసరం. దీనిపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించాం. మాస్టర్‌ప్లాన్ అంశంలో వచ్చిన వినతులపై ఈ సమావేశంలో చర్చించాం. ఎమ్మెల్యేల నుంచి అందిన వినతుల్లో 90 శాతం పరిష్కరించాం. 6,836 చదరపు కి.మీ పరిధిలో వీఎంఆర్డీఏ విస్తరించి ఉంది. ఈనెల చివరి నాటికి సెమీ రింగురోడ్డు డీపీఆర్ సిద్ధమవుతుంది. భోగాపురం ఎయిర్‌పోర్టుకు ఏడు కనెక్టింగ్ రోడ్లను వీఎంఆర్డీఏ నిర్మిస్తోంది. ఇప్పటికే మూడు పూర్తయ్యాయి. భోగాపురం ఎయిర్‌పోర్టుకు బీచ్ కారిడార్ ప్రతిపాదన ఉంది. రూ.14వేల కోట్లతో తాగునీటి ప్రాజెక్టు వస్తోంది. ఇది పూర్తయితే 95 శాతం ఇళ్లకు తాగునీరు అందుతుందని మంత్రి నారాయణ వివరించారు. మాస్టర్ ప్లాన్ మేరకు విశాఖ పట్టాణాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని పురపాలక శాఖ మంత్రి నారాయణ అన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. నగరం అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ అవసరమని ఆయన తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించామమని మంత్రి వెల్లడించారు. 'నగరం అభివృద్ధి చెందాలి అంటే మాస్టర్ ప్లాన్ అవసరం. 6,836 చదరపు కి.మీ పరిధిలో వీఎంఆర్డీఏ ఉంది. 4,387.36 చదరపు కిలోమీటర్ల పరిధిలో మాస్టర్ ప్లాన్ సిద్ధమైంది. మిగిలిన ప్రాంతంలో రానున్న అక్టోబర్ నెలకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తాం. వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్‌పై వచ్చిన వినతులపై సమీక్షలో చర్చ జరిపాం. ఎమ్మెల్యేలు తీసుకువచ్చిన వినతులు 90 శాతం పైగా పరిష్కారం చూపాం. 2021లో రూపొందించిన మాస్టర్ ఎ÷–లాన్‌ను రీవిజిట్ చేయాలని ప్రజా ప్రతినిధులు సీఎంను కోరారు. దీనిపై భారీ ఎత్తున అభ్యంతరాలు వచ్చాయి. తొలుత 3720 అభ్యంతరాలు రాగా రెండవసారి 1236 అభ్యంతరాలు వచ్చాయి. సమీక్షకు హాజరుకాని ఎమ్మెల్యేలతో చర్చించి మాస్టర్ ప్లాన్ ప్రకటిస్తాం' అని మంత్రి నారాయణ తెలిపారు. హైదరాబాద్ తరహాలో విశాఖలో సెమి రింగ్ రోడ్డు నిర్మించాలని సీఎం చంద్రబాబు ప్రతిపాదించారు. రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర సెమి రింగ్ రోడ్డు నిర్మాణం. ఈనెల చివరికి సెమి రింగ్ రోడ్డు డీపీఆర్ సిద్ధం అవుతుంది. అలానే భోగాపురం విమానాశ్రయంకు బీచ్ కారిడార్ ప్రతిపాదన ఉంది. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో ఎస్టీపీలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రాపర్టీ టాక్స్ విషయంలో పాత విధానాన్ని కొనసాగిస్తున్నాం' అని మంత్రి నారాయణ వెల్లడించారు.మరో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖ ఎకనామిక్ కారిడార్ ఆధారంగా సమీక్ష సమావేశం జరిగిందని చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రత్యేక అభివృద్ధి జోన్‌గా మారుతోందన్నారు.

# ఎట్టకేలకు తమిళనాడు ఉత్కంఠకు తెర

మొదటి పేజీ తరువాయి
గత నాలుగు రోజుల ఉత్కంఠకు తెరదించుతూ శనివారం గవర్నర్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ ప్రకటన చేశారు. అంతకుముందు విజయ్ తన అనుచరులతో కసలి గవర్నర్ను కలిసి చర్చించారు. తనకు మద్దతు ఇస్తున్న పార్టీల లేఖలను అందించారు. దీంతో సంతృప్తి చెందిన గవర్నర్ జోసెఫ్ విజయ్‌ను సిఎంగా నియమిస్తూ లేఖలను అందించారు. దాదాపు గంటా నలభై నిముషాలు వీరి భేటీ జరిగింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత కీలక మలుపులు తిరిగిన అత్యధిక స్థానాలు గెలిచిన విజయ్ నేతృత్వంలోని టీవీకేకు కాంగ్రెస్, వామపక్షాలు, వీసీకే, ఐయూఎంఎల్ మద్దతు తెలపడంతో ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ లైన్ క్లియర్ చేశారు. ఈ మేరకు తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్‌ను నియమిస్తూ లోక్‌భవన్ ఓ ప్రకటన విడుదల చేసింది. శనివారం గవర్నర్‌ను కలిసి తమకు మద్దతిచ్చిన పార్టీల లేఖలను అందజేసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని విజయ్ కోరారు. మెజార్టీ మార్క్ (118)కు చేరుకోవడంతో గవర్నర్ సమ్మతించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు చెన్నైలోని నెహ్రూ స్టేడియం వేదికగా టీవీకే చీఫ్ విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మే 13వ తేదీలోగా బల నిరూపణ చేసుకోవాలని సూచించారు. దీంతో ఇక తమిళనాడులో విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వం ఈనెల 10న కొలువు తీరనుంది. గవర్నర్ అపాయిమెంట్ ఇవ్వడంతో శనివారం సాయంత్ర లోక్‌భవన్‌లో ఆయనను విజయ్ కలుసుకున్నారు. టీవీకేకు మద్దతిస్తున్న కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, వీసీకే, ఐయూఎంఎల్ నేతలు కూడా విజయ్ వెంట గవర్నర్‌ను కలిశారు. ఎమ్మెల్యేల మద్దతు లేఖలను విజయ్ గవర్నర్‌కు అందజేశారు. ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాలని కోరారు. ఇందుకు గవర్నర్ సమ్మతించారు. చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ప్రమాణస్వీకార కార్యక్రమం ఏర్పాటు చేశారు. విజయ్‌తో పాటు 9 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. తదుపరి మంత్రి వర్గ విస్తరణలో భాగస్వామ్య పార్టీలకు అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది. ఈనెల 4న వెలువడిన ఫలితాల్లో విజయ్ టీవీకే 108 సీట్లతో ఏకైక పెద్దపార్టీగా నిలిచింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 118 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలం లేకపోవడంతో ప్రభుత్వం ఏర్పాటుకు సంబంధించిన గవర్నర్ మూడుసార్లు విజయ్‌కు అనుమతి నిరాకరించారు. ఈనెల 10వ తేదీతో గవర్నర్ ఇచ్చిన గడువు ముగియనుండటంతో ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది. రెండు చోట్ల నెగ్గిన విజయ్ ఒకచోట వదులుకోవాల్సి ఉండటంతో టీవీకే బలం 107కు చేరింది. కాంగ్రెస్ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు, వామపక్షాల నుంచి నలుగురు ఎమ్మెల్యేలు మద్దతు ఇవ్వడంతో అది 116కు చేరింది. అయితే మరో ఇద్దరు ఎమ్మెల్యేల మద్దతుపై సస్పెన్స్ కొనసాగుతూ వచ్చింది. ఎట్టకేలకు ఇద్దరు ఎమ్మెల్యేలున్న వీసీకే బేషరుతుగా టీవీకేకు మద్దతు తెలిపింది. దీంతో పూర్తి సంఖ్యాబలం చేకూరిన విజయ్ నాలుగోసారి గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరారు. అయితే అప్పుడు కూడా సస్పెన్స్ కొనసాగింది. కేరళ పర్యటన ఉండటంతో గవర్నర్ అందుబాటులో లేరని చెప్పిన లోక్‌భవనన్ వర్గాలు ఆ తర్వాత కొద్దిసేపటికే గవర్నర్ పర్యటన రద్దయిందంటూ ఆపాయింట్‌మెంట్ ఖరారు చేసింది. దీంతో నాలుగోసారి గవర్నర్‌ను కలిసిన విజయ్ పూర్తి సంఖ్యాబలాన్ని గవర్నర్ ముందుంచారు. దీంతో ప్రభుత్వం ఏర్పాటుకు లైన్ క్లియర్ అయింది. ప్రభుత్వ ఏర్పాటులో టీవీకేకు మద్దతు ఇస్తున్న వీసీకే.. క్యాబినెట్ బెర్తులు మాత్రం వద్దని చెప్పింది. 'మేం ప్రభుత్వంలో చేరబోం. వెలుపలి నుంచే మద్దతు ఇస్తాం. భవిష్యత్‌లో ప్రభుత్వంలో భాగం అవుతామా లేదా..? అన్నది చెప్పలేం. రాష్ట్రపతి పాలనను నివారించేందుకు, ప్రజల తీర్పును నెరవేరేలా చేసేందుకు ప్రభుత్వ ఏర్పాటులో భాగం అవుతున్నాం' అని వీసీకే చీఫ్ తిరుమావళవన్ మీడియాకు వెల్లడించారు. తాము ఇప్పటికీ డీఎంకే నేతృత్వంలోని కూటమిలోనే ఉన్నామని వీసీకే, ఐయూఎంఎల్ వెల్లడించడం గమనార్హం. ఇప్పటికే వామపక్షాలు కూడా క్యాబినెట్ పదవులు వద్దని చెప్పిన విషయం తెలిసిందే. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో చెన్నై సమీపంలో టీవీకే ఎమ్మెల్యేలు ఉంటున్న రిసార్ట్ బయట భద్రతను భారీగా పెంచారు. ప్రస్తుతం విజయ్‌కు మద్దతు ఇస్తున్న సభ్యుల సంఖ్య 120కి చేరింది.పార్టీల వారీగా సంఖ్యాబలం ఇలా ఉన్నాయి. టీవీకే : 107, కాంగ్రెస్ : 5, సీపీఐ : 2, సీపీఎం : 2, వీసీకే : 2, ఐయూఎంఎల్: 2 ఉన్నాయి.

# కేరళంపై కాంగ్రెస్ మల్లగుల్లాలు
# సిఎం ఎవరనేదానిపై తేల్చుకోలేని పార్టీ

## – నేడు స్పష్టత వచ్చే అవకాశం ఉందన్న పార్టీ నేతలు

తమిళనాట ముఖ్యమంత్రి పదవిపై ఏర్పడిన సందిగ్ధత వీడడంతో ఇప్పుడు అందరి దృష్టి పొరుగు రాష్ట్రం కేరళపై పడింది. ఫలితాలు వెలువడి ఐదు రోజులు గడుస్తున్నా.. సీఎం ఎవరనే దానిపై ఇంకా స్పష్టతరాలేదు. సీఎం ఎంపికపై దిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన సమావేశం జరిగినప్పటికీ.. సీఎం పేరును మాత్రం వెల్లడించలేదు. దీంతో ఆదివారం దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ విజయఢంకా మోగించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పర్యటించిన ఏఐసీసీ పరిశీలకులు ముకుల్ వాస్నిక్, అజయ్ మాకెన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు శుక్రవారం నివేదిక సమర్పించారు. ఈ క్రమంలోనే శనివారం సాయంత్రం 4 గంటలకు ఖర్గే నివాసంలో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి రాహుల్ గాంధీ, కేపీసీసీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్, సీఎం పదవి రేసులో ఉన్న వీడీ సతీషన్, కేసీ వేణుగోపాల్, రమేశ్ చెన్నితల హాజరయ్యారు. కీలక సమావేశం ముగిసిన అనంతరం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షీ మీడియాతో మాట్లాడారు. సీఎం అభ్యర్థి ఎవరనే దానిపై ఇంకా చర్చలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని, పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు సంయమనం పాటించాలని కోరారు. నాయకత్వ ఎంపికపై అధిష్ఠానం సమష్టిగా నిర్ణయం తీసుకుంటుందన్నారు. మరోవైపు సీఎం ఎవరనేది ప్రకటించే ముందు మరోసారి చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# క్లాస్‌లో డెమో ఇస్తూ కుప్పకూలిన టీచర్
# గెండెపోటుతో మృతి చెందినట్లు గుర్తింపు

జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. క్లాస్ రూమ్ లో డెమో ఇస్తూ గుండెపోటుతో కుప్పకూలాడు ఓ ఉపాధ్యాయుడు. శనివారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. ఖమ్మం జిల్లా మధిరలో చోటు చేసుకుంది ఈ విషాద ఘటన. జిల్లాలోని మధిర పట్టణం రెండోవార్డు ఎంఎ÷–లాయిస్ కాలనీకి చెందిన ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు గారపాటి జయరాజ్ ఖమ్మంలోని మమతా రోడ్ లో ఉన్న శ్రీ చైతన్య ఒలంపియాడ్ స్కూల్ లో వర్క్ షాప్ కి హాజరయ్యాడు. వర్క్ షాప్ లో భాగంగా క్లాస్ రూమ్ లో డెమో ఇస్తుండగా గుండెపోటుతో కుప్పకూలాడు జయరాజ్. డెమో ఇస్తున్న జయరాజ్ ఒక్కసారిగా కుప్పకూలడంతో అతనిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు సహ ఉపాధ్యాయులు. అయితే.. అప్పటికే జయరాజ్ మరణించినట్లు తెలిపారు డాక్టర్లు. జయరాజ్ డెమో ఇస్తూ కుప్పకూలిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. జయరాజ్ మరణంతో అతని కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. అప్పటిదాకా హుషారుగా పాఠం చెబుతున్న జయరాజ్ ఒక్కసారిగా కుప్పకూలడం జీర్ణించుకోలేక పోతున్నామని అంటున్నారు తోటి ఉపాధ్యాయులు. ఈ ఘటనతో మధిర పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఎపిలో పలువురు ఐఎఎస్‌ల బదిలీలు

ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఐఏఎస్ అధికారుల బదిలీలు, అదనపు బాధ్యతలపై శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న శశి భూషణ్ కుమార్‌కు జలవనరుల శాఖ బాధ్యతలు అప్పగించింది. జలవనరుల శాఖ స్పెషల్ సీఎస్, ఫుల్ అడిషనల్ ఛార్జ్ బాధ్యతల నుంచి సీఎస్ సాయి ప్రసాద్‌కు ప్రభుత్వం రిలీఫ్ ఇచ్చింది. పర్యావరణ, అటవీ శాఖ ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండేకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ ఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు జీఓ ఆర్టీ నెంబర్ 918ను సీఎస్ జి.సాయి ప్రసాద్ జారీ చేశారు.

# ఎలుకల మందుతాగి డ్రైవింగ్
# ప్రమాదానికి గురైన ఆటో డ్రైవర్

జిల్లాలోని చౌటకూర్ వద్ద జాతీయ రహదారి 161పై శనివారం రోడ్డు ప్రమాదం చోటు జరిగింది. కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి ఎలుకల మందు తాగి ఆటో నడపడం.. ప్రమాదానికి దారితీసింది. మందు ప్రభావంతో ఆటోను కంట్రోల్ చేయలేక రోడ్డు పక్కన ఆరబోసిన వరి కుప్పలను ఢీకొట్టడంతో వాహనం బోల్తా పడింది. సదరు ఆటో డ్రైవర్ గత కొంతకాలంగా కుటుంబ సమస్యలతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే మనస్తాపానికి గురైన అతను ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకొని, ఎలుకల మందు తాగి ఆటో నడిపాడు. ఆటో చౌటకూర్ శివారులోకి రాగానే డ్రైవర్ అస్వస్థతకు గురవడంతో వాహనం నియంత్రణ కోల్పోయింది. రోడ్డుపైనే ఉన్న వరి కుప్పలపైకి దూసుకెళ్లడంతో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే అక్కడికి చేరుకుని డ్రైవర్‌ను బయటకు తీశారు. అతని వద్ద ఉన్న కాగితాలను పరిశీలించగా, తన ఆత్మహత్యాయత్నానికి కారణమైన కొందరు వ్యక్తుల పేర్లను అందులో రాసి ఉన్నట్లు గుర్తించారు. బాధితుడి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో వెంటనే చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పుల్కల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. ఆత్మహత్యకు గల కారణాలు, ఆ లేఖలో ఉన్న వ్యక్తుల వివరాలపై విచారణ చేస్తున్నారు.

# జాతీయ రహదారిపై మినీ ట్రక్కు బోల్తా.. ఒకరి మృతి..

నెల్లూరు జిల్లాలో శనివారం రోడ్డు ప్రమాదం సంభవించింది. మర్రిపాడు మండలం చుంచులూరు సమీపంలోని 565వ నంబర్ జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న మినీ ట్రక్కు.. ప్రమాదవశాత్తు బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో పదిమంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# చంద్రబాబు, పవన్ నివాసాలకు మోడీ

ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం హైదరాబాద్‌లో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా నగరంలోని ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నివాసాలకు ప్రధాని వెళ్లే అవకాశముంది. ఇప్పటికే చంద్రబాబు, పవన్ నివాస మార్గాల్లో భద్రతా సిబ్బంది ప్రధాని కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించారు. పవన్ కళ్యాణం ముక్కు సర్జరీతో రెస్ట్ తీసుకుంటున్నారు. చంద్రబాబు శనివారం బెంగాల్ సిఎం సువేందు అధికారి ప్రమాణానికి కూడా హాజరయ్యారు.

# నిజామాబాద్ జిల్లాలో రోడ్డు ప్రమాదం..

నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలో తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. ఓ ఇసుక లారీ.. ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న సుమారు 15 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అదృష్టవశాత్తూ ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు ఘటనపై విచారణ చేస్తున్నారు.

# కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం: ఎంపీ కడియం కావ్య

- వర్షాకాలంలో ప్రజలు పడిన ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం
- నాగరాజు కృషితో వర్ధన్నపేట అభివృద్ధికి వేగం
- ఎంపీ నిధులతో ఇప్పటికే రూ.1.25 కోట్లు మంజూరు
- ప్రతి ఏడాది నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు కేటాయింపు




**కరపత్రం ప్రతినిధి మే 9**
వర్ధన్నపేట నియోజకవర్గంలో ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యంగా చేపట్టి, అభివృద్ధి చేసి, చేతల ప్రభుత్వంగా నిలుస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం వర్ధన్నపేట పట్టణంలోని ఆకేరు వాగుపై రూ.46 లక్షల 90 వేల వ్యయంతో చేపడుతున్న చెక్‌డ్యాం శాశ్వత మరమ్మత్తు పనులకు స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజుతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన రైతు వారోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడిన కడియం కావ్య, గత పాలకులు ప్రజల సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే నియోజకవర్గ అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయని పేర్కొన్నారు. వర్ధన్నపేట ప్రాంతంలో వైద్యురాలిగా పనిచేసిన రోజుల్ని గుర్తు చేసుకుంటూ, వర్షాలు కురిసినప్పుడల్లా రోడ్లపై భారీగా నీరు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని తెలిపారు. ఆ సమస్యను ఎన్నిసార్లు గమనించినా గత పాలకులు శాశ్వత పరిష్కారంపై దృష్టి పెట్టలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే నాగరాజు చొరవతో చెక్‌డ్యాం మరమ్మత్తు పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఇకపై వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. "కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం" అని స్పష్టం చేసిన ఆమె, ప్రజలకు నేరుగా ఉపయోగపడే అభివృద్ధి పనులకే ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. తన ఎంపీ నిధుల నుంచి ఇప్పటికే వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధికి రూ.1.25 కోట్లు మంజూరు చేశానని తెలిపారు. ప్రతి ఏడాది రూ.50 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు అభివృద్ధి నిధులు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గ సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఎమ్మెల్యే నాగరాజు అభివృద్ధికి కృషి చేస్తున్నారని ప్రశంసించారు. "ఈ ప్రాంతానికి ఆడబిడ్డగా నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తాను" అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక ద్వారా 90 రోజుల వ్యవధిలో ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరవేస్తూ, పెండింగ్ సమస్యలకు వేగంగా పరిష్కారం చూపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సారంగపాణి, ఉపాధ్యక్షురాలు శోభారాణి, సాగునీటి శాఖ అధికారులు రాంప్రసాద్, కిరణ్‌కుమార్, రాజు, అమర్‌నాథ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటయ్య, దేవస్థాన కమిటీ చైర్మన్ ప్రభాకర్, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర, జిల్లా నేతలు



**కరపత్రం ప్రతినిధి చీఫ్ బ్యూరో, మే 9**
పరకాల నియోజకవర్గంలోని 16వ డివిజన్ ధర్మారం గ్రామానికి చెందిన బైకని రమాదేవి – మల్లేశం దంపతుల కనిష్ఠ కుమారుడు శ్రీధర్ – శ్రావణి వివాహ వేడుకకు శనివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రావు పద్మ, బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షిస్తూ.. వివాహ కానుకను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు జాలిగాపు ప్రసన్న రాంప్రసాద్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గట్టికొప్పుల రాంబాబు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కూతురు రాజు కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గోదాసి అశ్విని కుమార్, జిల్లా కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతికుమార్, సంగెం మండల అధ్యక్షులు చంద్రమౌళి, డివిజన్ సీనియర్ నాయకులు బైకని వెంకటేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సంకతల శ్రీనివాస్, భూత్ అధ్యక్షులు, డివిజన్ నాయకులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మజ్జిగ పంపిణీతో సేవా స్ఫూర్తి చాటిన శ్రీ నాగ సాయి చంద్ర హెల్పింగ్ హాండ్స్

- ముఖ్య అతిథులుగా హనుమకొండ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, ఆసుపత్రి పర్యవేక్షణాధికారి డాక్టర్ బి. విజయలక్ష్మి




**కరపత్రం ప్రతినిధి చీఫ్ బ్యూరో, మే 9**
తీవ్రమవుతున్న ఎండల నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కలిగించే ఉద్దేశంతో శ్రీ నాగ సాయి చంద్ర హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో శనివారం హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి ప్రాంగణంలో ఉచిత చల్లని మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు నూగూరి చంద్రమోహన్, కోర్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి హనుమకొండ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, ఆసుపత్రి పర్యవేక్షణాధికారి డాక్టర్ బి. విజయలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరై బాలింతలు, వారి బంధువులు, ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు మజ్జిగ పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండుతున్న ఎండల్లో ప్రజలకు చల్లని మజ్జిగ అందించడం అభినందనీయమని కొనియాడారు. "ప్రార్థించే పెదవుల కంటే సహాయం చేసే చేతులే గొప్పవి" అని పేర్కొంటూ, నూగూరి చంద్రమోహన్ నేతృత్వంలోని సంస్థ సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రశంసించారు. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరుగుతున్న తరుణంలో ప్రజలకు చల్లని మజ్జిగ ఎంతో ఉపశమనం కలిగిస్తోందని తెలిపారు. ముఖ్యంగా బాలింతలు, వారి కుటుంబ సభ్యులు, సామాన్య ప్రజల కోసం ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం సంస్థ సేవాతత్పరతకు నిదర్శనమన్నారు.
భవిష్యత్తులో కూడా శ్రీ నాగ సాయి చంద్ర హెల్పింగ్ హాండ్స్ చేపట్టే సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, కోర్ కమిటీ సభ్యులు డి. శశికిరణ్, ఎన్. సతీష్, ఎం. శ్రీనివాస్, కె. శ్రీధర్, బి. సుదర్శన్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ఎండల తీవ్రత తగ్గించేందుకు గ్రీన్ మ్యాట్ ఏర్పాటు




**కరపత్రం ప్రతినిధి చీఫ్ బ్యూరో, మే 9**
పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఉపశమనం కలిగించే ఉద్దేశంతో హనుమకొండ నగరంలోని 47వ డివిజన్ బాపూజీనగర్ సిగ్నల్ వద్ద కాంగ్రెస్ నాయకులు దువ్వ వీర వెంకటరాజులు, రేవతి (హనుమకొండ జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు) ఆధ్వర్యంలో గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధాన రహదారిపై గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేయడం వల్ల వేడి ప్రభావం కొంత మేర తగ్గి, ప్రయాణికులు, వాహనదారులు, పాదచారులకు ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ఎండాకాలంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, కాజీపేట సీఐ వెంకన్న, ఎస్ఐ సుధాకర్‌తో పాటు పోలీసు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎం.ఏ. షబ్బీర్, తమ్ము (హనుమకొండ జిల్లా మైనారిటీ వైస్ చైర్మన్), ఎం.డి. అష్ఫాక్, జిల్లా మైనారిటీ నాయకులు అరుణ్ బబ్లు, నీను, కార్తిక్ బబ్లు, శంకర్, షేక్ ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ తదుపరి మజిలీ తెలంగాణే: ఎంపీ ఈటల రాజేందర్

» మోదీ సభకు మల్కాజిగిరి నుంచి లక్ష మంది హాజరు అవుతారు



**కరపత్రం ప్రతినిధి మే 9**
తెలంగాణలో బీజేపీనే ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ప్రజలు భావిస్తున్నారని, రాష్ట్ర అభివృద్ధి కోసం బీజేపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. శనివారంసికింద్రాబాద్‌లోని గాయత్రి గార్డెన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. తెలంగాణలో బీజేపీకి ప్రజాదరణ రోజురోజుకు పెరుగుతోందని అన్నారు. దేశంలో ఇప్పటికే 22 రాష్ట్రాల్లో బీజేపీ విజయకేతనం ఎగురవేసిందని, తెలంగాణ 23వ రాష్ట్రంగా అవతరించబోతుందని ధీమా వ్యక్తం చేశారు. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారిగా తెలంగాణకు వస్తుండటం రాష్ట్ర ప్రజలకు గర్వకారణమని పేర్కొన్నారు. దేశాన్ని అస్థిరపరచాలని చూసిన శక్తులను ఎదుర్కొని, అఖండ భారతాన్ని సురక్షితంగా ఉంచుతామని ఇచ్చిన హామీని మోదీ ప్రభుత్వం నిలబెట్టు కుందని తెలిపారు.
తెలంగాణలో బీజేపీనే ప్రత్యామ్నాయ శక్తిగా ప్రజలు భావిస్తున్నారని, బీఆర్ఎస్‌ను తిరస్కరించి కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే రెండేళ్లలోనే ప్రజలు విసిగిపోయారని విమర్శించారు. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోకుండా ఉండాలంటే, నియంతృత్వ పోకడలకు ముగింపు పలకాలని, అభివృద్ధి సాధించాలంటే బీజేపీ అధికారంలోకి రావాల్సిందేనని ప్రజల్లో భావన బలపడుతోందన్నారు. నేడు (ఆదివారం) జరగనున్న ప్రధాని మోదీ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా భారీ సంఖ్యలో హాజరవుతున్నారని చెప్పారు. ఎన్నికల సమయంలో మోదీ ప్రచారానికి వచ్చినప్పుడు మల్కాజిగిరి ప్రజలు చూపిన ప్రేమ మరెక్కడా చూడలేదని గుర్తుచేశారు. కంటోన్మెంట్‌లో ఎమ్మెల్యే స్థానం కోల్పోయినా, మోదీ ప్రభావంతో ఎంపీ ఎన్నికల్లో 25 వేల ఓట్ల మెజారిటీ సాధించామని తెలిపారు.
మల్కాజిగిరి ప్రజలు మరోసారి అదే ప్రేమాభిమానాలు చూపించేందుకు సిద్ధంగా ఉన్నారని, ప్రజల్లో కనిపిస్తున్న ఉత్సాహం కార్యకర్తలకు మరింత స్ఫూర్తినిస్తోందన్నారు. నేటి సభకు మల్కాజిగిరి పార్లమెంట్ పరిధి నుంచి లక్ష మందికి పైగా హాజరుకానున్నారని వెల్లడించారు. సభకు వచ్చే ప్రజలకు ఎండ ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు, వెయ్యి బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.
గత రెండేళ్లుగా బీజేపీ చేస్తున్న ప్రజా కార్యక్రమాలను చూసి ప్రజలు పెద్ద ఎత్తున సభకు హాజరైతే తమకు మరింత ఉత్సాహం లభిస్తుందని అన్నారు. దేశాభివృద్ధి కోసం మోదీకి ప్రజలు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.
జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా బీజేపీ విజయాన్ని సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేసిన ఈటల రాజేందర్, కార్యకర్తలు ప్రజల మధ్య ఉంటూ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగతంగా ఎవరైనా ఏమి మాట్లాడినా బీజేపీ సంస్కారవంతమైన పార్టీ అని, దాడులు చేయడం లేదా తిట్టడం తమ సంస్కృతి కాదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీకి టీఆర్ఎస్ చీఫ్ కవిత బహిరంగ లేఖ

» తెలంగాణ ప్రయోజనాలపై నాలుగు కీలక డిమాండ్లు


Telangana Rakshana Sena
Kalvakuntla Kavitha
President


Telangana Rakshana Sena
Kalvakuntla Kavitha
President


**కరపత్రం ప్రతినిధి చీఫ్ బ్యూరో, మే 9**
ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటన నేపథ్యంలో టీఆర్ఎస్ చీఫ్ కే కవిత శనివారం బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ అభివృద్ధి, బీసీల హక్కులు, సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి నాలుగు కీలక అంశాలపై కేంద్ర ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలని ఆమె కోరారు. లేఖలో ప్రధానంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించడం, 2027 జనగణనలో బీసీ గణన చేపట్టడం, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా ఇవ్వడం, తెలంగాణ బీసీ రిజర్వేషన్ బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం పొందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల కరువు సమస్యకు శాశ్వత పరిష్కారమని పేర్కొన్న కవిత, 12.31 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా ప్రకటించి 90 శాతం కేంద్ర నిధులతో త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.
అలాగే దేశంలో బీసీల జనాభాపై ఖచ్చితమైన గణాంకాలు లేకపోవడం వల్ల సంక్షేమ పథకాల అమలులో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. అందుకే 2027 జనగణనలో బీసీల కోసం ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేసి, వారి కులాల వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని కోరారు. మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు ప్రత్యేక సబ్ కోటా కల్పించినప్పుడే వెనుకబడిన వర్గాల మహిళలకు రాజకీయంగా సమాన అవకాశాలు లభిస్తాయని కవిత అభిప్రాయపడ్డారు. ఇక తెలంగాణ ప్రభుత్వం విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ ఆమోదించిన బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం లభించేలా కేంద్ర ప్రభుత్వం సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. తెలంగాణకు మేలు చేసే ఈ అంశాలపై రాష్ట్ర బీజేపీ ఎంపీలు కూడా ప్రధాని దృష్టికి తీసుకెళ్లి, సానుకూల నిర్ణయం తీసుకునేలా కృషి చేయాలని కవిత కోరారు.

# ప్రతి కుటుంబం వెంటనే సెల్ఫ్ ఎన్యుమరేషన్ వివరాలు నమోదు చేసుకోవాలి

– జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పిలుపు



**కరపత్రం ప్రతినిధి వరంగల్, మే 9**
2027 జనగణనలో భాగంగా నిర్వహిస్తున్న ఆన్‌లైన్ స్వీయ జనగణనకు ఈ నెల 10వ తేదీ రాత్రి 12 గంటల వరకు మాత్రమే అవకాశం ఉన్నందున, వరంగల్ జిల్లా ప్రజలందరూ తప్పనిసరిగా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు.ప్రజలు ఇంటి వద్ద నుంచే సులభంగా ౦వ.ఎవఅంబం.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా స్వీయ గణన పూర్తి చేసుకోవచ్చని తెలిపారు.మొబైల్ ఫోన్ ద్వారానే ఈ ప్రక్రియను సులభంగా పూర్తి చేయవచ్చని,తమకు నచ్చిన భాషను ఎంపిక చేసుకుని కుటుంబ వివరాలను నమోదు చేయవచ్చని పేర్కొన్నారు.గత నెల 26వ తేదీ నుంచి ప్రారంభమైన ఈ స్వీయ జనగణన కార్యక్రమం ఈ నెల 10వ తేదీతో ముగియ నున్నందున, ఇంకా నమోదు చేయని వారు వెంటనే ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.జనగణన ప్రక్రియలో భాగంగా ముందుగా స్వీయ గణన,అనంతరం గృహాల లెక్కింపు,తదుపరి పూర్తి స్థాయి జనగణన చేపడతారని వివరించారు. ఈ నెల 11వ తేదీ నుంచి ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి హౌస్ లిస్టింగ్ ప్రక్రియను ప్రారంభిస్తారని తెలిపారు.దేశ ప్రణాళికలు,సంక్షేమ పథకాల రూపకల్పన, భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలు, వనరుల సమర్థవంతమైన పంపిణీకి జనగణన అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.అద్దె ఇళ్లలో నివసిస్తున్న వారు కూడా తమ ప్రస్తుత నివాసం నుంచే వివరాలను నమోదు చేసుకోవచ్చని తెలిపారు.జనగణన సందర్భంగా కుటుంబానికి సంబంధించిన పూర్తి మరియు సరైన వివరాలను అందించాలని ప్రజలను కోరారు.ప్రజలు అందించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని,అది కేవలం జనాభా లెక్కల కోసం మాత్రమే వినియోగించబడుతుందని స్పష్టం చేశారు.ఆన్‌లైన్ నమోదు పూర్తయ్యాక ఎన్యుమరేషన్ ఐడి లభిస్తుందని,ఆ ఐడీ ఆధారంగా ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ప్రక్రియ వేగంగా పూర్తవుతుందని తెలిపారు.స్వీయ జనగణనకు ఒక్కరోజే గడువు మిగిలి ఉన్నందున,జిల్లా ప్రజలందరూ బాధ్యతగా పాల్గొని ఈ జాతీయ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పిలుపునిచ్చారు.


"SECUNDERABAD"
WILL TURN SAFFRON
BJP Public Meeting
Hon'ble Prime Minister
Shri Narendra Modi Ji
May 10, 2026
4:00 PM
Parade Ground Secunderabad

కరపత్రం తెలుగు దిన పత్రిక

ఆదివారం మే 10, 2026

# కీర్తిశేషులు డాక్టర్ పెద్ద నర్సింలు కీర్తిశేషులు సిద్ధిరాములు జ్ఞాపకార్థం ఉచిత మంచి నీటిని ఏర్పాటు చేసిన తనయుడు డాక్టర్ శ్రీనివాస్

- పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి
- స్థానిక సర్పంచ్ దండం ఆదర్శ్ పలు పార్టీల గ్రామ నాయకులు యువకులు ప్రజలు









**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట మే 9**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్ర ప్రజలు అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఎంతో ప్రేమ ఆప్యాయతలుగా వారికి ఉన్నటువంటి రోగాలను తగ్గించినటువంటి ఘనత కీర్తిశేషులు తన తండ్రి డాక్టర్ పెద్ద నరసింహులు అని తనేడు డాక్టర్ శ్రీనివాస్ తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన తండ్రి 50 సంవత్సరాల నుండి వైద్యం చేశారని రోగులకు ఎన్నో సేవలు చేసి వేల ప్రజల రోగాలను తగ్గించినటువంటి మహాత్మ మహానీయుడు డాక్టర్ పెద్ద నరసింహులు తాను ఆరోగ్యానికి గురి కావడంతో మెరుగైన చికిత్స నిమిత్తం వైద్యం చేయించిన ఫలితం లేకుండా పోయిందని కీర్తిశేషులు పెద్ద నరసింహులు తనయుడు శ్రీనివాస్ తెలియజేశారు గత కొన్ని నెలల క్రితం తన బాబాయ్ తమ ఆసుపత్రి లోనే మెడికల్ షాప్ ఉన్నదని తాను మధ్యాహ్నం భోజనం చేసి వస్తాను అని ఇంటికి వెళుతున్నటువంటి సమయంలో ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో కొన్ని రోజులుగా చికిత్సలు పొందుతున్నటువంటి సందర్భంలో ఆయన కూడా మరణించారని తన తండ్రి బాబాయిల జ్ఞాపకార్థం ప్రజలకు ఏదో విధంగా సహాయపడలే అనే ఉద్దేశంతోనే వేసవి కాలంలో మానవునికి ముఖ్యంగా ఒక పూట భోజనం లేకపోయినా నీరు లేకుంటే ఒక క్షణమైనా ఉండలేని పరిస్థితి ముందే ఎండలు మండుతున్నాయని ఎండాకాలం ఖచ్చితంగా అత్యధికంగా నీరును సేవిస్తే మానవునికి ఎటువంటి రోగాలు కలవకుండా ఉంటాయని ఉద్దేశ్యంతోనే ఉచితంగా తన తండ్రి బాబాయి లా పేరున వారి ఆస్పత్రి ఆటో స్టాండ్ వద్ద మినరల్ ఫిల్టర్ వాటర్ ప్రజలందరికీ ఉచితంగా సేవించే విధంగా అందుబాటులోకి తీసుకువచ్చాడని ప్రజలు నీటిని ఉచితంగా తాగడానికి వీలుగా చల్లటి నీరు అందజేయడం జరుగుతుందని తనున్న రోజుల్లో మినరల్ వాటర్ కేవలం ప్రజలకే కాకుండా గ్రామంలోని గ్రామ ప్రజలకు కూడా ఉచితంగా అందించాలని ఉద్దేశం ఉన్నదని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిట సునీత లక్ష్మారెడ్డి స్థానిక వెల్దుర్తి పట్టణ సర్పంచ్ ఆదర్శ్ ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్ మాజీ ఎంపీటీసీలు వెన్నవరం మోహన్ రెడ్డి మెదక్ జిల్లా మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు కోదండ కృష్ణా గౌడ్ మాజీ ఎంపీటీసీ జగ్గ అశోక్ గౌడ్ బిజెపి పార్టీ సీనియర్ నాయకులు అంగడిపేట శ్రీనివాస్ గౌడ్ గ్రామ ప్రజలు పలు పార్టీలకు చెందిన నాయకులు యువకులు పాల్గొన్నారు

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా లో స్పెషల్ లైఫ్ మెంబెర్ షిప్ డ్రైవ్



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ మే 9**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా లో లైఫ్ సభ్యత్వం స్పెషల్ డ్రైవ్ స్టార్ట్ ప్రారంభించబడినది. కరీంనగర్ జిల్లా లో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ స్పెషల్ లైఫ్ సభ్యతం తీసికోవాలని అడిషన్సల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) డాక్టర్. అశ్విని తానాజీ వకడే కోరినారు. ఈ కార్యక్రమంలో లైఫ్ మెంబెర్ షిప్ స్పెషల్ డ్రైవ్ ఇంచార్జ్ జిల్లా ఆఫీసర్స్ , రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పెండ్యాల కేశవ రెడ్డి, ట్రెజరర్ పోరెడ్డి శ్రీహరి రెడ్డి, కమిటీ సభ్యుడు ఇంజనీర్ కోల అన్నా రెడ్డి పాల్గొన్నారు.

# పోచమ్మ వాడ ప్రభుత్వ పాఠశాలలో బోరు వేయించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ మే 9**

బోర్ వెల్ ను ప్రారంభించిన కార్పొరేటర్ మాసం గణేష్.కరీంనగర్ పట్టణం39 వ డివిజన్ పోచమ్మవాడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నీటి అవసరాల కోసం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బోరు వేయించారు. శనివారం రోజున బోర్ వెల్ ను స్థానిక కార్పొరేటర్ కార్పొరేటర్ మాసం గణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాసం గణేష్ మాట్లాడుతూ పాఠశాలలో నీటి సమస్య ఉందనే విషయాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకు వెళ్ళగానే ఆయన వెంటనే స్పందించి బోర్ మంజూరు చేయించారని తెలిపారు. పాఠశాల అవసరాల కోసం బోర్ వేయించిన కేంద్రమంత్రి బండి సంజయ్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి. హరీష్, ఉపాధ్యాయులు ఎం. రాజు, అంగన్వాడీ టీచర్ పద్మ, గోనెల రమేష్ ,పాఠశాల సిబ్బంది, విద్యార్థినీలు, విద్యార్థులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఓయువత నీ పద్ధతి మార్చుకో... క్రమశిక్షణ నేర్చుకో..

– హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ ఏ.ఎస్. శ్రీనివాస్



**కరపత్రం ప్రతినిధి –హైదరాబాద్:**

మనం సాంకేతికంగ ఎంతో పురోగతి సాధించిన, బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవలసిన విద్యార్థులు పోకిరి చేష్టలతో, ఒక మహిళ ఐపీఎస్ అధికారి పట్ల ప్రవర్తించిన తీరు యావత్ తెలంగాణ జాతిని నివ్వేరపరిచిందని, మన విద్యా వ్యవస్థ ఎటువైపు దిగజారుతున్నదని మన పయనం ఎటువైపు కొనసాగుతున్నదని? ప్రశ్నించారు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఏ ఎస్ శ్రీనివాస్, శనివారం నాడు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ, మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి సుమతిని, అందరూ అభినందిస్తున్నారని, అన్నారు. ఒక ఉన్నత స్థాయి పోలీస్ అధికారిణి సాధారణ మహిళగా రోడ్డుమీద నిలబడితే 40 మంది మగవారు ఆమెను చుట్టుముట్టి వేధించారంటే అది కేవలం ఒక క్రైమ్ రిపోర్ట్ కాదు అది మన సమాజం సామూహిక మానసిక వైఫల్యం అని అన్నారు. ఈ 40 మందిలో ప్రతి ఒక్కరూ ఒక వేటగాడిలా ప్రవర్తించడం వెనక ఉన్న వికృత సైకాలజీని మనం లోతుగా తవ్వవలసిన అవసరం ఉందని అన్నారు. ఆ 40 మంది విద్యార్థుల గుంపు కూడా ఒకేలా లేదని విడివిడిగా వెళుతున్న బ్యాచులు ఆమెను చూడగానే ఒకేలా స్పందించాయంటే రాత్రిపూట తిరుగుతున్న యువతలో ఎంతమంది కి ఈ మానసిక రోగం ఉందో అర్థమవుతుందని అన్నారు. వీరి దృష్టిలో రాత్రిపూట ఒంటరిగా కనిపించే మహిళా ఒక మనిషి కాదు కేవలం తమ శరీర వాంఛలు తీర్చుకునే ఒక వ్యాపార వస్తువు అన్నారు. నీ రేటెంత? అని అడిగే ధైర్యం వారికి ఎక్కడి నుంచి వచ్చిందంటే అది మన పితృ సామ్య వ్యవస్థ వారికి ఇచ్చిన లైసెన్స్ అన్నారు. ఆడపిల్ల కనిపిస్తే ముద్దయినా పెట్టాలి కడుపైన చెయ్యాలి. గౌరవించాల్సిన పనిలేదు ఆమెకు ఒక ధర కట్టి కొనొచ్చు అనే అహంకారం వీరి రక్తంలో ఇమిడిపోయి ఉంది అన్నారు. ఇటీవల దిల్ సుఖ్ నగర్ బస్టాండ్ సమీపంలో జరిగిన సంఘటన జుగుప్స ను కలిగిస్తుందని 40 మందిలో అత్యధికలు చదువుకున్న విద్యార్థులే కావడం అత్యంత విషాదకరమని, రాత్రిపూట మహిళ బయట ఉంటే ఆమెను ఏమైనా అడిగే హక్కు తమకు ఉందనే భ్రమలో వీరు బతుకుతున్నారని, ఇద్దరు ముగ్గురు కలిస్తే చాలు మృగం నిద్రలేస్తుందని ఆ 40 మంది విడివిడిగా ఇద్దరు ముగ్గురు చొప్పున వేదించాలని ఒకడున్నప్పుడు భయపడేవాడు కూడా పక్కన ఇంకో స్నేహితుడు తోడవగానే తన నైతికతను చంపేసుకుంటున్నాడని ఒకడు నీచంగా వాగితే పక్కన ఉన్న వాడు నవ్వి ప్రోత్సహిస్తున్నాడని ఆ ప్రోత్సాహం వారిని మరిన్ని అసభ్య పదజాలాలు వాడేలా చేస్తుందని, రాత్రి చీకటి తమను గుర్తుపట్టనివ్వదని ధీమా వారిని పిరికిపందల నుండి వేటాడే మృగాలుగా మారుస్తుందని, తాము ఒక వస్తువు అనుకోని రేటు కట్టాలని చూసిన వ్యక్తి తమ మెడకు బేడీలు వేసే అత్యున్నత శక్తి అని తెలిసినప్పుడు వారి అహంకారం ఒక్కసారిగా కుప్పకూలి పోతుందని, నువ్వు ఏ అమ్మాయిని చూసినా ఆమె వెనుక ఒక కమిషనర్ ఆఫ్ పోలీస్ సుమతి ఉండొచ్చు అనే భయం నీ మెదడులో నిరంతరం ఉండాలి అని ఈ ఘటన ద్వారా ఆమె సమాజానికి స్పష్టంగా ఇచ్చిన సందేశం అని, హీరోయిన్ వెంటపడడమే హీరో లక్షణం అని నమ్మే పిచ్చితనం నుండి యువత బయటకు రావాలని తోటి మనిషి బాధను పంచుకునే సహానుభూతి లేని సమాజంలో శవాల కుప్పతో సమానం అని డిగ్రీలు వస్తున్నాయని క్యారెక్టర్ రావడం లేదని ఈ నలభై మంది విద్యార్థులకు ఇప్పుడు కావలసింది జైలు శిక్షతో పాటు క్రమశిక్షణ నేర్పే థెరఫీ కావాలని కమిషనర్ ఆఫ్ పోలీసు సుమతి కేవలం 40 మంది విద్యార్థులను పట్టుకోలేదని మన కళ్ళ ముందు ఉన్న ముసుగును తొలగించారని ఆ బస్టాండ్ లో ఉన్నది కేవలం ఒక అధికారిణి కాదు అని ఆమె మన సమాజపు ఆత్మగౌరవమని ఆమెకు హాట్సాఫ్ అన్నారు శ్రీనివాస్.

# సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ఉచిత వైద్య శిబిరం

– గంగిశెట్టి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు



**కరపత్రం ప్రతినిధి చిగురుమామిడి:**

చిగురు మామిడి మండలం రేకొండ గ్రామంలో గంగిశెట్టి మధురమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మేగా వైద్య శిబిరం నిర్వహించామని ట్రస్ట్ ఫౌండర్ గంగిశెట్టి జగదీశ్వర్ తెలిపారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ అల్లేపు సంపత్ ప్రారంభించి వైద్య పరీక్షలు చేసుకున్నారు. ఈ శిబిరంలో శ్రీనివాస విజన్ సెంటర్ చిగురుమామిడి మరియు మెడికవర్ హాస్పిటల్ వారు 258 మందికి ఉచితంగా బిపి, షుగర్ , ఈ సి జీ, కంటి, మరియు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమా వారికి ఉచితంగా మందులు, చుక్కల మందులు పంపిణీ మరియు 29 మందికి కంట్లో పొరలు ఉన్నట్లు గుర్తించి వారికి ఉచిత కంటి ఆపరేషన్ చేపిస్తామని కంటి పరీక్ష నిపుణులు తిప్పారపు శ్రీనివాస్ తెలిపారు. ఈ శిబిరానికి వచ్చిన వారికి భోజనం వసతి కూడా కల్పించామని, అనంతరం డాక్టర్స్ కి మరియు సిబ్బంది కి శాలువాతో సత్కరించి ట్రస్ట్ మెమెంటో అందచేయండం జరిగింది.ఈ శిబిరంలో హాస్పిటల్ సిబ్బంది , కారోబర్ రాజు, గోపగొని తిరుపతి, సతీష్ , కార్తీక్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# న్యాయబద్ధమైన రిజర్వేషన్ల పై 'మోడీ' స్పష్టత ఇవ్వాలి

– డాక్టర్ సంగని మల్లేశ్వర్ ,పాస్ రాష్ట్ర అధ్యక్షులు



**కరపత్రం ప్రతినిధి హనుమకొండ**

బీసీ బిడ్డగా చెప్పుకునే ప్రధాని నరేంద్ర మోడీ న్యాయబద్ధమైన రిజర్వేషన్లపై ఎందుకు దాట వేస్తున్నారని పూలే ఆశయ సాధన సమితి (పాస్ ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ ప్రశ్నించారు.ఈరోజు కాకతీయ విశ్వవిద్యాలయం ,జర్నలిజం విభాగంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ తాడూరి శాస్త్రి అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ విచ్చేసి మాట్లాడుతూ దక్షిణాదిన పాగా వేయాలనే ప్రధాని మోడీ ఓబీసీల రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించకుండా దగా చేస్తున్నారని అన్నారు .కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పంపిన ఓబీసీలకు 42శాతం రిజర్వేషన్లు బిల్లు పార్లమెంట్ లో 9వ షెడ్యూల్ లో చేర్చకుండా తొక్కిపెట్టడం ఎంతవరకు సమంజసం అంటూ నిప్పులు చెరిగారు. బీజేపీ ఓబీసీలను ఓటు బ్యాంకుగా చూస్తుందే కానీ ,మేమెంతో మాకంతా నినాదం అమలు చేసేందుకు సుప్రీం కోర్టును సాకుగా చూపుతున్నారని, అటువంటిది ఈడబ్ల్యుఎస్ 10శాతం రిజర్వేషన్లలో చట్టబద్ధత కల్పించిన మోడీ వైఖరి బీసీ సమాజం గమనిస్తుందని అన్నారు.80కోట్ల ప్రజలను మోసం చేసేందుకు ఓబీసీల ఆరాధ్య దైవం మహాత్మా జ్యోతిరావు పూలే స్మరణ చేసుకుంటూ కొత్త నాటకానికి తెరలేపిన ప్రధాని మోడీ హ్యాట్రిక్ తర్వాత తెలంగాణకు విచ్చేస్తున్న సందర్భంగా 'పాస్' పది డిమాండ్లను 1) సమగ్ర కులగణన కోసం ఎస్సీ,ఎస్టీల మాదిరిగా ఓబీసీల కాలం చేర్చాలి. 2) కొలీజియం పేరుతో వివక్ష చూపుతున్న ఉన్నత న్యాయస్థానాల్లో బీసీలకు ప్రాతినిధ్యం కల్పించాలి 3) తెలంగాణ ప్రభుత్వం పంపిన 42శాతం రిజర్వేషన్లు బిల్లుకు చట్టబద్ధత కల్పించేందుకు 9వ షెడ్యూల్లో చేర్చి పార్లమెంట్ లో చట్టబద్ధత కల్పించాలి. 4) బీసీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక బడ్జెట్ రూపొందించాలి.5) బీసీ ప్రధానిగా ఉన్న మోడీ ప్రభుత్వంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి.6) మహిళా బిల్లులో ఓబీసీల సబ్ కోటా ప్రకటించాలి.7) పేదలకు అందే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ పునఃసమీక్షించాలి.8) మండల్ కమిషన్ సిఫార్సులను బేషరత్ గా అమలుచేయాలి.9) దేశంలోని బీసీ బిడ్డ స్వేచ్ఛగా జీవించేందుకు బీసీ రక్షణ చట్టం చేయాలి.10) ఎస్సీ,ఎస్టీల మాదిరిగానే ఓబీసీలపై క్రిమీలేయర్ ఎత్తివేయాలని లేఖ విడుదల చేసారు.ఈ న్యాయమైన రాజ్యాంగబద్ధమైన డిమాండ్లపై ప్రధాని మోడీ ఓబీసీల పై స్పష్టత ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మెరుగు బాబుయాదవ్, జిల్లా కార్యదర్శి గొడిశాల సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాం వీరయ్య, డాక్టర్ వంగాల సుధాకర్ జిల్లా కార్యదర్శి డాక్టర్ ఏ .సంపత్ కుమార్, పాస్ నాయకులు ఎలకంటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**

ప్రజా సమస్యలపై పోరాడే గొంతుకలను అక్రమ అరెస్టులతో అణచివేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం బోయిన్‌పల్లి మండలం స్తంభంపల్లి గ్రామంలో అక్కనపల్లి కరుణాకర్‌ను పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే ఉద్యమకారులను గౌరవించినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం నిలుస్తుందని పేర్కొన్నారు. అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని, ఉద్యమకారులకు ఎల్లప్పుడూ ప్రజల మద్దతు ఉంటుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ కోర్ట్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడిసె సదానందం, బోయిన్ పల్లి మాజీ మండల అధ్యక్షులు మేడుదల మల్లేశం, ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, స్తంభంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కస్తూరి బాపురెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అల్లూరి రవీందర్ రెడ్డి, బోయిని రాజు తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక మండలంలో పలు వివాహ కార్యక్రమంలో పాల్గొన్న ఓడితల ప్రణవ్ బాబు..



**కరపత్రం ప్రతినిధి వీణవంక మే 9**

వీణవంక మండలం వల్బపూర్ గ్రామానికి చెందిన అబ్బర వేన ఓదెల కుమారుడీ వివాహం తాజ్ గార్డెన్ అబాది జమ్మికుంట నందు జరిగింది వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వాదించిన శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గం ఇంచార్జి ఓడితల ప్రణవ్ బాబు అనంతరంవీణవంక మండలం కనపర్తి గ్రామానికి చెందిన చిట్టి రెడ్డి చంటి రెడ్డి కుమారుడి వివాహ రెసెప్షన్ కనపర్తి లో జరిగింది అనంతరం బేతిగల్ గ్రామం లో భోగం వెంకట స్వామి కుమారుడు వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రణవ్ బాబు వారి వెంట మండలం కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్,నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్, నాయకులు కోమిడి రాకేష్ రెడ్డి, జిల్లా కార్యదర్శిలు వావిలాల సత్యనారాయణ, కంకణాల జగదీశ్వర్ రెడ్డి,సర్పంచ్ అందె శ్రీమతి - కుమార్, ఉపసర్పంచ్ లు నామని విజేందర్, మడ్డి మహేష్,డైరెక్టర్ కామిడి శ్రీపతి రెడ్డి, మసాడి చొక్కా రావు, మేకల ఎల్లారెడ్డి,తదితరులు పాలుగోన్నారు